ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

● జడ్జి మహంతి వైష్ణవి

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి మహంతి వైష్ణవి

చౌటుప్పల్, నవంబర్ 13 : విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లి విజయాలను సాధించాలని చౌటుప్పల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి మహంతి వైష్ణవి అన్నారు. బాలల దినోత్సవంలో భాగంగా బుధవారం స్థానిక బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఆనంతరం విద్యార్థి దశలో తీసుకోవాల్సిన వివిధ జాగ్రత్తలను ఆమె వివరించారు. ప్రతిఒక్కరికీ న్యాయపరమైన విషయంలో కోర్టు సహకారం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్, రాపోలు వేణు, తాడూరి పరమేశ్, ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలం, జక్కర్తి శేఖర్, చామట్ల జంగయ్య, సత్యనారాయణ, తడక మోహన్, జెల్లా రమేశ్, ఎండీ ఖయ్యూం, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు సంస్థాన్ విద్యార్థులు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ దీప

సంస్థాన్ నారాయణపురం, నవంబర్13 : మండల కేంద్రానికి చెందిన మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అండర్19 రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక య్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా అథ్లెటిక్స్ పోటీలను భువనగిరిలో నిర్వహించారు. ఇందులో పాల్గొన్న మోడల్ స్కూల్ కళాశాల విద్యార్థినిలు 200 మీటర్ల విభాగంలో మేకల చరణ్య మొదటి బహుమతి,100 మీటర్ల విభాగంలో నందిని మూడో బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ దీప, వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేశ్ అభినందించారు.

ఉచిత కంటి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్

తాజ్‌పూర్‌లో ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 13 : సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో బుధవారం డాక్టర్ సుమంత్ కంటి ఆసుపత్రి భువనగిరి ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కంటి సమస్యలున్న ప్రతి ఒక్కరికీ ఉచిత కంటి శిభిరం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాను చేపడుతూ గ్రామంలో అన్ని మౌలిక సదుపాయాలను సమకూర్చిన శ్రీనివాస్ సేవా తత్పరత ఎంతో గొప్పదని కొనియాడారు. అనంతరం ర్యాకల శ్రీనివాస్ దాతృత్వంతో వైద్య పరీక్షలు చేసుకున్న గ్రామస్తులకు ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాశ్ గౌడ్, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ భట్కీర్ బీరప్ప

బొమ్మలరామారం, నవంబర్13 : నాగినేనిపల్లి గ్రామానికి చెందిన ఎడ్లెర్ల సత్తయ్య, అతని భార్య ఎడ్లెర్ల నిర్మల పదిహేను రోజుల వ్యవధిలో అనారోగ్యంతో మృతి చెందారు. దీనితో వారి ఇద్దరు పిల్లలు ఆనాథలుగా మారారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడు భట్కీర్ బీరప్ప బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి సానుభూతిని తెలియజేశారు. తల్లితండ్రులను కోల్పోయి ఇంటర్ చదువుతున్న మధు, ఏడో తరగతి చదువుతున్న సహస్రల చదువులకు పూర్తిగా ఆర్థిక సాయం అందజేస్తానని తెలిపారు. వారికి తక్షణ సహాయంగా రూ.10వేల రూపాయలు అందజేశారు. మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గౌడసంఘం నూతన బాధ్యులకు సన్మానం

హైదరాబాద్‌లో గౌడ సంఘం నూతన పాలకవర్గాన్ని సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్

ఆలేరు రూరల్, నవంబర్ 13 : మండలంలోని కొలనుపాక గౌడ సంఘం నూతనంగా ఎన్నికైన పాలకవర్గం మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్‌ను బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని భిక్షమయ్యగౌడ్ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘం అధ్యక్షుడు మాసపేట రాజుగౌడ్, దూడల భాగయ్య, మడిపల్లి నర్సింహులు, దూడల సాగర్, గడ్డం సందీప్, మిట్టపల్లి సుభాశ్, మడిపల్లి శ్రీధర్, బీమగొని సారయ్య తదితరులున్నారు.

రామన్నపేట దవాఖాన సూపరింటెండెంట్‌గా ఈశ్వర్

దవాఖాన సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ఈశ్వర్

రామన్నపేట, నవంబర్13 : రామన్నపేట ప్రభుత్వ దవాఖాన సూపరిండెంట్‌గా టి.ఈశ్వర్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. దవాఖాన సూపరిండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బి. వీరన్న ఆరోగ్య కారణాలరీత్య తమ బాధ్యతలను దవాఖాన సీనియర్ వైద్యుడు సివిల్‌సర్జన్ ఈశ్వర్‌కు పూర్తి బాధ్యతలు అప్పగించారు. ఈసందర్భంగా నూతన సూపరింటెండెంట్ ఈశ్వర్ మాట్లాడుతూ... ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందజేస్తానని తెలిపారు. వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

గోవులను తరలిస్తున్న వాహనం పట్టివేత

చౌటుప్పల్ పట్టణంలో గోవులను తరలిస్తున్న లారీ

చౌటుప్పల్, నవంబర్13 : చౌటుప్పల్ పట్టణంలో పోలీసుల తనిఖీలో గోవులను తరలిస్తున్న లారీని గుర్తించి సీజ్ చేశారు. బుధవారం మధ్యాహ్నం విజయవాడ నుంచి హైదరాబాద్‌లోని బహదూర్‌పురాకు అక్రమంగా 70 గోవులను వాహనంలో తరలిస్తుండగా చౌటుప్పల్ పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో పట్టుకున్నారు. గోవులను తరలిస్తున్న కర్నాటకు చెందిన ఎండీ ఖాజా, హరిహర హరిజన్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు పోలీసు ఇన్‌స్పెక్టర్ మన్మథ కుమార్ తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

అరూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

బీబీనగర్ : లక్ష్మీదేవిగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

\వలిగొండ,నవంబర్13 : కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని వేగవంతంగా కాంటాలు వేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. మండలంలోని అరూరులో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. తేమశాతం ఉన్న ధాన్యాన్ని త్వరగా తూకం వేసి మిల్లులకు తరలించాలని, మిల్లు యజమానులు వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లుగా దిగుమతి చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, జిల్లా పౌర సఫరాల అధికారి వనజాత, జగదీశ్, తాసీల్దార్ పి. శ్రీనివాస్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అంజనీదేవిపాల్గొన్నారు.

జిల్లాలో 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

● అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భూదాన్‌పోచంపల్లి : జిల్లాలో మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా ఇప్పటివరకు 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అదనపు కలెక్టర్ వీరారెడ్డి తెలిపారు. మండలంలోని జూలూరు, భూదాన్‌పోచంపల్లిలో బుధవారం ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. 15 రోజుల్లో ధాన్యం పూర్తిగా కొనుగోలు చేస్తామని చెప్పారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలతో తీసుకున్నప్పుడు రైస్ మిల్లులు ఎందుకు అభ్యంతరం చెప్తారని ప్రశ్నించారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధరణికి సంబంధించిన ఫైల్స్ పెండింగ్లో ఉన్నాయా అని ప్రశ్నించారు. అధికారులు సమయపాలన పాటించాలని, ఫిర్యాదులు వస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, తాసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఎంపీడీవో రాపర్తి భాస్కర్‌గౌడ్, మండల వ్యవసాయ అధికారి శైలజ, ఎంఆర్ఐలు గుత్తా వెంకట్‌రెడ్డి, నరసింహారెడ్డి, సీఈఓలు సద్దుపల్లి బాల్‌రెడ్డి, రేబ్బాస్ నరసింహ, ఏఈఓ మానస, రైతులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేపట్టాలి

బీబీనగర్ : ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధికారులకు సూచించారు. మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తూకం వేయాలని, సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సూచించారు. అనంతరం రైతులతో మాట్లాడి కొనుగోలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాసీల్దార్ ఎం. శ్రీధర్, ఏపీఎం శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు : ఆర్డీఓ

బొమ్మలరామారం, నవంబర్13 : రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని నాగినేనిపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తూకం జరిగిన వెంటనే ధాన్యాన్ని మిల్లుకు తరలించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. తాసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, రైతులు ఉన్నారు.

ఘనంగా కంఠమహేశ్వర స్వామి కల్యాణోత్సవాలు

కంఠమహేశ్వర స్వామి ఉత్సవాల్లో పాల్గొన్న గౌడ సంఘం నేతలు

చౌటుప్పల్, నవంబర్ 13 : చౌటుప్పల్ పట్టణంలోని సురమాంబ కంఠమహేశ్వర స్వామి కల్యాణోత్సవాలు బుధవారం తొలి రోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవాలయ అవరణంలో ఉదయం మామిడి తోరణాలు, దేవతామూర్తుల అలంకరణ, గణపతి పూజ తదితర కార్యక్రమాలను వేద పండితులు మంత్రోచ్చారణలతో నిర్వహించారు. గౌడ సోదరులు ఉత్సవాల్లో భాగంగా మాలధారణ వేసుకున్నారు. ఆనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం నేతలు బత్తుల లక్ష్మయ్య గౌడ్, చింతకింది అంజయ్య గౌడ్, బత్తుల శ్రీశైలం గౌడ్, ఊడుగు శ్రీనివాస్ గౌడ్, ఊడుగు మల్లేశం గౌడ్, తొర్పునూరి మల్లేశం గౌడ్, సందగళ్ల సతీశ్ గౌడ్, చెవ్వగోని వెంకటేశం గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కంకర రోడ్డుపై తప్పని కష్టాలు

ఆత్మకూరు(ఎం) : మోత్కూర్–భువనగిరి ప్రధానరోడ్డు వెంట ఉన్న కాటేపల్లి బ్రిడ్జిపై పోసిన కంకర

ఆత్మకూరు(ఎం), నవంబర్13 : మోత్కూర్–భువనగిరి ప్రధాన రోడ్డు వెంట ఉన్న కాటేపల్లి వద్ద నిర్మించిన బ్రిడ్జిపై కిలోమీటర్ మేర పోసి వదిలేసిన కంకర రోడ్డుతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంవత్సరం క్రితం బ్రిడ్జి నిర్మాణం పూర్తైనప్పటికీ బ్రిడ్జిపై బీటీ రోడ్డు వేయకుండా కంకరపోసి వదిలేశారు. దీంతో ప్రతిరోజూ ఇదే రోడ్డు వెంట వెళ్లే ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందిచి బ్రిడ్జిపై బీటీ రోడ్డు నిర్మించాలని సూచించారు.

ఆత్మకూర్ వాసికి డాక్టరేట్

ఆత్మకూరు(ఎం) డాక్టరేట్ పొందిన పట్టాతో రవీందర్

డాక్టరేట్ అందుకుంటున్న బోనాల మహేశ్

ఆత్మకూరు(ఎం), నవంబర్13 : మండల కేంద్రానికి చెందిన జట్ట రవీందర్ బుధవారం ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టరేట్ పట్టాను పొందారు. రవీందర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి, కడప జిల్లా పొద్దుటూరులోని రాయలసీమ కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు. హైదరాబాద్‌లోని ఉస్మానియ యూనివర్సిటీ ప్రవేశ పరీక్షలో 2వ ర్యాంక్ సాధించి వ్యాయామ విద్యావిభాగంలో పీహెచ్‌డీ అడ్మిషన్ పొందారు. కబడ్డీ, ఖోఖో బాయ్స్ బిట్ విన్ డీఏహెచ్ గ్రూప్ 14–16 ఇయర్స్ ఆన్ తెలంగాణ స్టేట్ అను అంశంపై అధ్యయనం చేశాడు. మండలంలోని పల్లెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం నిర్వహిస్తున్న రవీందర్‌కు ఉస్మానియ యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేయడం పట్ల మండల ప్రజలు, మిత్రులు అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడు బోనాల మహేశ్‌కు డాక్టరేట్

అడ్డగూడూరు : మండలంలోని జానకిపురం గ్రామానికి చెందిన బోనాల మహేశ్‌కు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది. సీనియర్ ప్రొఫెసర్ బి.సునీల్‌కుమార్ పర్యవేక్షణలో ఎఫెక్ట్ ఆఫ్ రెసిస్టన్స్ ట్రైనింగ్ ఫర్ ది డెవలప్‌మెంట్ ఆఫ్ మోటర్ ఫిట్నెస్ అండ్ ఫిషియోలాజికల్ వేరియబుల్ అమొంగ్ కబడ్డీ ప్లేయర్స్‌పై థీసెస్‌ను ఉస్మానియా యూనివర్సిటీకి సమర్పించారు. దానిని పరిశీలించిన అధికారులు డాక్టర్‌ఆఫ్ ఫిలాసఫీని ప్రకటించారు.బోనాల నగేశ్ ప్రస్తుతం వలిగొండ మండలంలోని పులిగిల్ల జడ్పీహెచ్ఎస్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా మహేశ్‌ను పలువురు అభినందించారు.

సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న గోశిక కరుణాకర్

చౌటుప్పల్, నవంబర్ 13 : వచ్చే నెల 15,16,17 తేదీల్లో చౌటుప్పల్ పట్టణంలో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహా సభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్ అన్నారు. పట్టణ కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభల కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎండీ పాషా, బండారు నర్సింహ, అవ్వారి రామేశ్వరీ, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, బొడ్డు అంజిరెడ్డి, దాడి సురేందర్ రెడ్డి, తొర్పునూరి మల్లేశం పాల్గొన్నారు.

సంస్థలు, ఆశ్రమాల రిజిస్ట్రేషన్లు తప్పనిసరి

● జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 13 : జిల్లాలో దివ్యాంగుల సంక్షేమానికి నిర్వహిస్తున్న పాఠశాలలు, ఆశ్రమాలు, వివిధ సంస్థలు దివ్యాంగుల సంక్షేమ చట్టం 2016 ప్రకారం తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిర్వహణకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ చేసుకోని వారు ఈ నెల 30లోపు జిల్లా సంక్షేమ అధికారి, మహిళా శిశు వికలాంగుల కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్‌లు లేకుండా నిర్వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మోత్కూరు ఎంపీడీఓగా బాలాజీ

డి.బాలాజీ

మోత్కూరు, నవంబర్13: మండల నూతన ఎంపీడీఓగా డి. బాలాజీ నియమితులయ్యారు. కార్యాలయంలో బుధవారం ఆయన బాధ్యతలను స్వీకరించారు. మేడ్చల్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా డిప్యుటేషన్‌పై పని చేశారు. ఎంపీడీఓగా బదిలీపై మోత్కూరుకు వచ్చారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన పేదలకు అందించడం కోసం, గ్రామాల అభివృద్ధి కోసం పని చేస్తానని తెలిపారు.

హజ్రత్ సిరాజుద్దీన్ ఖాద్రీ ఉర్సు ప్రారంభం

భువనగిరి అర్బన్, నవంబర్ 13 : పట్టణంలోని మేమన్‌గంజ్ మసీద్ ఆవరణలో గల దర్గా హజ్రత్ సిరాజుద్దీన్ ఖాద్రీ ఉర్సును బుధవారం దర్గా పెద్దలు ప్రారంభించారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి చాదర్ సమర్పించారు. భక్తిశ్రద్ధతో నాతే షరీఫ్ పఠిస్తూ గంధం ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్గా ముతవల్లి అమీన్‌మెమన్, హనీఫ్, ఖాజా, బషీరుద్దీన్, ఇబ్రహీం, షఫీఫ్, హనీఫ్, మైమన్, ఎండీ ఇంతియాజ్ అహ్మద్, ఇస్తియాక్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న గ్రామస్తులు

ఆత్మకూరు(ఎం), నవంబర్13 : మండలంలోని కూరెళ్లలో ఎరుకల మల్లయ్యగౌడ్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. మృతుని కుటుంబానికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ అయిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల హరిదీప్‌రెడ్డి సహకారంతో అందజేసిన రూ.5వేలను గ్రామస్తులు మృతుని కుటుంబానికి అందజేశారు. ఉప్పల మత్స్యగిరి, మహేశ్, నవీన్, నాగారాజు తదితరులున్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహుడి తిరుకల్యాణోత్సవం

యాదగిరిగుట్టలో నిత్య తిరుకల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, నవంబర్13 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి నిత్య తిరుకల్యాణోత్సవం వైభవంగా సాగింది. ప్రధానాలయ మొదటి ప్రాకార మండపంలో బుధవారం సుదర్శ నారసింహహోమం జరిపిన అనంతరం స్వామి, అమ్మవార్లను దివ్యమనోహరంగా ముస్తాబు చేసి గజవాహనంపై వేంచేపు చేసి కల్యాణోత్సవ సేవను నిర్వహించారు. అనంతరం లక్ష్మీసమేతుడైన నారసింహస్వామివారిని ఆరాధిస్తూ సుమారు గంటన్నరకు పైగా నిత్యతిరు కల్యాణ తంతును జరిపారు. తెల్లవారు జామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. శ్రీస్వామివారికి తులసి సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, శ్రీఆంజనేయస్వామివారికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనబాగ్యం కల్పించారు. సువర్ణమూర్తులకు బంగారుపుష్పార్చన అత్యంత వైభవంగా జరిగింది. సాయంత్రం స్వామివారికి వెండి మొక్కు జోడు సేవలో భాగంగా స్వామి వారికి గరుఢవాహన సేవ, అమ్మవారికి తిరుచ్చి వాహన సేవను వైభంగా జరిపారు. ప్రధానాలయంతో పాటు పూర్వగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం కార్తిక మాస వేడుకలు విశేషంగా జరిగాయి. కొండ కింద సత్యనారాయణ స్వామి వ్రత మండపం సందడిగా మారింది. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాల వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో దీపారాధన చేపట్టి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. శ్రీవారికి 10 వేల మంది భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ. 25,17,314 ఆదా యం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు. స్వామివారిని గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు సంప్రదాయ స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

యాదగిరి గుట్ట ఆలయ అభివృద్ధి పనుల పరిశీలన

యాదగిరిగుట్టలో పనులను పరిశీలిస్తున్న ఈఎన్సీ అధికారులు

యాదగిరిగుట్ట, నవంబర్13: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి దివ్యక్షేత్రంలో పెండింగ్‌లో ఉన్న పనులతోపాటు నూతనంగా చేపట్టాల్సిన పనులపై వైటీడీఏ, ఈఎన్సీ, ఆర్ అండ్‌బీ అధికారులు బుధవారం పరిశీలించారు. కొండపై స్వామివారి ఆలయం, మాఢ వీధులు, కొండపైన బస్టాం డ్, కొండకింద అన్నదానసత్రం, హరిత టూరిజం హోటల్, ఎంట్రీ ప్లై ఓవర్, దేవస్థానం బస్టాండ్, టెంపుల్ సిటీ, గండి చెరు వు, వ్రత మండపం, బస్ బే, షాపింగ్ కాంప్లెక్స్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. యాదగిరిగుట్ట పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రస్తుతం పెండింగ్‌తోపాటు నూతనంగా చేపట్టాల్సిన పనులపై పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. గతంలో రూ. 100 కోట్ల పనులు చేపట్టినట్లుగా నివేదికల్లో పొందుపరిచారని, దీనిపై క్షేత్రస్థాయి తనిఖీ చేసి పనులు చేశారో చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఈ క్రమంలో చీఫ్ ఇంజినీర్లు మోహన్‌నాయక్, పుల్లాదాసు, రాజేశ్వర్‌రెడ్డి, హెచ్ఎండీఏ సీఈ పరంజ్యోతి గతంలో చేపట్టిన పనుల ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రెండు మూడు రోజుల్లో సీఎంకు నివేదించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైటీడీఏ ఎస్ఈ వసంతనాయక్, ఈఈ సునీల్, అర్అండ్‌బీ ఈఈ బీల్యానాయక్, ఏఈఈలు శ్రీనివాస్, దేవస్థాన సివిల్ ఈఈ దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీల అభ్యున్నతికి కృషి

కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాశికంటి శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆడెపు బాలస్వామిని సన్మానిస్తున్న జిల్లా కమిటీ సభ్యులు

ఆలేరు టౌన్, నవంబర్ 13 : రాష్ట్రంలో పద్మశాలీల అభ్యున్నతికి కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాశికంటి శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆడెపు బాలస్వామి అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రం లో బుధవారం జిల్లా కమిటీ ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో నేతన్నలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపుతామన్నారు. సిరిసిల్లలో ఇటీవల నేతన్నలు పనులు లేక ఆత్మహత్యలకు పాల్పడడం బాధాకరమన్నారు. ఆలేరు నేతన్నలకు రావలసిన త్రిఫ్టు అమౌంట్ వారి అకౌంట్లో డబ్బులు పడక రెండు నెలలుగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి కమిటీలో ఆలేరుకు సముచిత స్థానం దక్కడం అభినందనీయమని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బేతి రాములు, జిల్లా ప్రచార క